Vol/సంపుటి: 1 | No./సంచిక: 293 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in సోమవారం, 22 మే 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



# హైదరాబాద్‌లో 100 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం

**ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి: చంద్రబాబు**

28న ఎన్టీఆర్ శతజయంతి ప్రతి ఇంట్లో నివాళి అర్పించాలి..

శతజయంతి ఉత్సవాల్లో చంద్రబాబు

వందేళ్ల క్రితం వెలిగిన ఎన్టీఆర్ అనే జ్యోతి.. వెయ్యేళ్లకు సరిపడా కాంతినిచ్చింది: బాలయ్య

హైదరాబాద్ మే 21 (యదార్థవాది) సినీ దిగ్గజం, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాల్సిందేనని, ఇచ్చే వరకు పోరాటం సాగిస్తామన్నారు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి కైత్లాపూర్ మైదానంలో ఏర్పాటు చేసిన శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు చంద్రబాబు.ఎన్టీఆర్‌కు భారతరత్న ఇస్తే దేశానికే గౌరవమన్నారు చంద్రబాబు. మే 28న ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ప్రతి ఇంట్లో ఆయనకు నివాళి అర్పించాలని కోరారు. ఎన్టీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు శక్తి అని అన్నారు. తెలుగు జాతి ఆస్తి అని తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా ఉంటారన్నారు. లంచాలు నచ్చక ఉద్యోగానికి రాజీనామా చేసిన వ్యక్తి ఎన్టీఆర్

మిగతా 2లో..



# అమెరికాలో మీరు చాలా పాపులర్

**మోదీతో అమెరికా ప్రెసిడెంట్ బైడెన్**

**మిమ్మల్ని సినిమా స్టార్లు కూడా కలవాలని అనుకుంటున్నారు..**

**హిరోషిమాలో దేశాధినేతల సమావేశంలో బైడెన్, మోదీ చిట్‌చాట్**

న్యూఢిల్లీ మే 21 (యదార్థవాది) జపాన్ లోని హిరోషిమాలో శనివారం క్వాడ్ దేశాధినేతల సమావేశం జరిగిన విషయం తెలిసిందే. ఈ సమావేశం తర్వాత అమెరికా ప్రెసిడెంట్ బైడెన్, భారత ప్రధాని నరేంద్ర మోదీల మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. ప్రధాని మోదీ అమెరికాలో కూడా బాగా పాప్యులర్ అయ్యారని బైడెన్ చెప్పారు. మా దేశంలో కూడా మీరు బాగా పాప్యులర్ అయ్యారు. మీరు వస్తున్నారని తెలిసి చాలామంది మిమ్మల్ని కలవాలని ప్రయత్నిస్తున్నారు. వచ్చే నెలలో వాషింగ్టన్ లో మీతో పాటు డిన్నర్ తీసుకునే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించాలంటూ చాలామంది నాకు ఫోన్ చేస్తున్నారు. సినిమా స్టార్ల నుంచి మా బంధువుల దాకా గతంలో ఎన్నడూ ఫోన్ చేయనివారు కూడా ఇప్పుడు ఫోన్ చేస్తున్నారు. మీరు నిజంగా నన్ను బాగా ఇరకాటంలో పెడుతున్నారు' అంటూ మోదీతో బైడెన్ చెప్పారు. బైడెన్ మాట్లాడుతున్నది విని అక్కడే ఉన్న ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోని ఆల్బనీస్ మాట్లాడుతూ తనకూ అదే సమస్య ఎదురయ్యిందని చెప్పారు. భారత ప్రధాని మోదీ పాప్యులారిటీ ఆస్ట్రేలియాలో కూడా పెరిగిపోయిందని చెప్పారు. చాలామంది ఆస్ట్రేలియన్లు మోదీని కలిసేందుకు ఎదురుచూస్తున్నారని వివరించారు. క్వాడ్ సదస్సులో పాల్గొనేందుకు మోదీ వస్తున్నారని తెలిసి పలువురు ఫోన్ చేసి రిక్వెస్ట్ చేశారని ఆల్బనీస్ చెప్పారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అయితే ఈ క్వాడ్ సదస్సు ఆస్ట్రేలియాలోనే జరగాల్సింది. ఈ సదస్సు కోసం ఆస్ట్రేలియా ఏర్పాట్లు కూడా చేసింది. చివరి నిమిషంలో అమెరికా ప్రెసిడెంట్ బైడెన్ తన షెడ్యూల్ మార్చుకోవాల్సి రావడంతో క్వాడ్ దేశాధినేతలు టోక్యోలో భేటీ అయ్యారు.

# కవిత అరెస్టు.. మా పని కాదు

- లిక్కర్ వ్యవహారం సీబీఐ చూసుకుంటుంది
- ఫ్లెక్సీలు పెట్టించుకున్నంత మాత్రాన దేశ్ కి నేత కాలేరు
- రెండు వేల నోట్లరద్దును అవినీతిపరులు వ్యతిరేకిస్తున్నారు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



2 లో..



## 3 కోట్ల నకిలీ విత్తనాలు దొరికితే.. చీటింగ్ కేసులా!

- ఆలమా ట్రేడింగ్ కేసు నీరుగార్చే ప్రయత్నం
- వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులే ఈ నకిలీ దందాకు సూత్రధారులు
- పిడి యాక్టు అమలు కావడం లేదు
- సిఐటియు జిల్లా కార్యదర్శి ప్రవీణ్

సంగారెడ్డి మే 21(యదార్థవాది)అరుగాలం కష్టం చేస్తు భూమిని నమ్ముకొని జీవిస్తారు రైతులు. కష్టం చేసి పండించిన పంటకు సరైన ధ రులు లేక నష్ట పోతారు , నకిలీ విత్తనాలు పురుగు మందులతో రైతులు నిత్యం నష్ట పోతున్నారని సి ఐ టి యు జిల్లా కార్యదర్శి ప్రవీణ్ అన్నారు.ఇటీవల ఆత్మకూర్ పొట్టి పల్లి శివారు లో

మిగతా 2లో..

## కొత్త పార్లమెంట్‌ను రాష్ట్రపతి ప్రారంభించాలి

ప్రధాని ప్రారంభించే విషయంలో ప్రతిపక్షాల అభ్యంతరం: రాహుల్ గాంధీ



2లో..



2లో..

## మోదీ కాళ్లు మొక్కిన న్యాగినియా దేశ ప్రధాని

# నేటి విచారణకు రాలేను

తన తల్లి ఆస్పత్రి నుండి డిశ్చార్జి అయిన తర్వాత వస్తాను.. సీబీఐకి మరోసారి లేఖ రాసిన అవినాశ్‌రెడ్డి






2లో..



## న్యాయవాదిపై దాడిని ఖండించిన షర్మిల

అందుకే బందిపోట్ల రాష్ట్ర సమితి అన్నాను అని వివరణ

2లో..

## 28 వ రోజుకు చేరిన విఓఏ ల నిరవధిక సమ్మె



ఎడపల్లి, మే 21 (యదార్థవాది) ఎడపల్లి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం ముందు విఓఏ ల చేస్తున్న నిరవధిక సమ్మె 28వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని వారు కోరారు అలాగే విఓఏలకు కనీస గౌరవ వేతనం 18 వేల రూపాయలు చెల్లించి,10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని వారు తెలిపారు.విఓఏ లకు గౌరవ వేతనం డిఆర్డిఏ శాఖ ద్వారా నేరుగా తమ ఖాతాలోనే జమ చేయాలన్నారు. గ్రేడింగ్ విధానాన్ని రద్దుచేసి పని భారం తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి విఓఏల సంఘం అధ్యక్షుడు సుదర్శన్, ఉపాధ్యక్షురాలు శోభ,కార్యదర్శి మంజుల,కోశాధికారి సహారా బాను,సహాయ కార్యదర్శి పోశెట్టి,విఓఏలు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివి..



ఎడపల్లి, మే 21 (యదార్థవాది): రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార, ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, యువతకు 18 ఏళ్ళకే ఓటు హక్కును కల్పిస్తూ యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా చేసిన సంస్కరణ కర్త రాజీవ్ గాంధీ అని అన్నారు ..భారతదేశ సాంకేతిక అభివృధి కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులు,ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన పాలనాధ్యక్షులు, భారత రత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పిస్తూ,రాజీవ్ గాంధీ ప్రతి పేద వాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రాజ్ కేకేసి జిల్లా చైర్మన్, బుద్ద పోశెట్టి కేకేసి బోధన్ నియోజకవర్గం కో ఆర్డినేటర్, నీరడి రవికుమార్ ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, సున్నపు ఒడ్డెన్న కేకేసి ఎడపల్లి మండల కో ఆర్డినేటర్, రాజశేఖర్, మసాపురం సాయిలు, మోయిన్, గొడుగు శేఖర్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు



ఆర్మూర్, మే 20 (యదార్థవాది): జర్నలిస్టుని మరియు బీసీ నాయకున్ని పరామర్శించిన జాతీయ ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు అబ్బగోని అశోక్ గౌడ్ గత కొన్ని రోజుల క్రితం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో జర్నలిస్ట్ వడ్ల తిరుపతి తన వృత్తిలో భాగంగా పనిచేస్తుండగా తన చేతుకు గాయం అవ్వడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆర్మూరు మండల ఉపాధ్యక్షుడు ఆటోలో ప్రయాణిస్తుండగా సాయిలు కాలు విరగడంతోవీరిద్దరిని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అబ్బగోని అశోక్ గౌడ్ పరామర్శించారు. సమాజ సేవ కోసం, ప్రజల కోసం పాటుపడుతున్న వడ్ల తిరుపతి మరియు సాయిలు ను భగవంతుడి దయవల్ల త్వరగ కోలుకోని యధావిధిగా తమ సేవను ప్రజలకు అందించాలని తెలిపారు. అందుకు తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



నిజామాబాద్, మే 21 (యదార్థవాది) జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కోశాధికారి సుదర్శన్ రెడ్డి హాజరవడం జరిగింది. ముందుగా వారు కాంగ్రెస్ భవన్లో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వినాయక్ నగర్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పిన్న వయసులో భారతదేశ ప్రధానిగా ఎన్నికై భారతదేశాన్ని శాస్త్ర, సాంకేతిక, తలి కమ్యూనికేషన్ రంగాన్ని దేశంలో అభివృద్ధి చేయడంతో పాటు దేశంలోని 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించి, విద్యాసంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు రాజీవ్ గాంధీ గారని, రాజీవ్ గాంధీ యొక్క స్ఫూర్తిని దేశంలోని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం రాష్ట్రంలో రైతుల పట్ల కెసిఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటినుండి నుండి రైతులను మోసం చేస్తూ తీవ్ర ఆవేదనకు గురి చేస్తున్నారని ఒక సంవత్సరం వారిని వేయమని మరో సంవత్సరం మొక్కజొన్న వేయమని మరో సంవత్సరం దొడ్డు రకం వడ్లు కొనమని ఇలా సంవత్సరానికో పంట వేయమని రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని, కెసిఆర్ ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల వల్ల తెలంగాణ తీవ్రంగా నష్టపోతుందని తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు ఎప్పుడు లేని విధంగా కేసీఆర్ పాలన రెట్టింపు అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి మీరు అందించడానికి లక్షల కోట్లు పెట్టి ప్రాజెక్టును నిర్మించామని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు సాగునీరు కోసం ప్రజలు తాగునీరు కోసం ఎందుకు ఇబ్బందులు పడుతున్నారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం వారి కాంట్రాక్టులు, కమిషన్ల కోసమే ప్రాజెక్టు నిర్మిస్తున్నారే తప్ప రైతాంగాన్ని ఉద్ధరించే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఆయన ఎద్దేవా చేశారు. జిల్లా రైతులు మరియు ప్రజలు తాగునీటికీ సాగునీటికి ఇబ్బంది పడుతున్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అలీ సాగర్ గూత్ప లాంటి ప్రాజెక్టులు నిర్మించామని ఆయన గుర్తు చేశారు.రైతుబంధు పేరుతో డబ్బులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని రైతులకు అదనంగా ఇచ్చే సబ్సిడీ విత్తనాలు, బ్యాంకుల రుణాలు, సబ్సిడీ ఎరువులు లాంటివి లేకుండా చేశారని ఆయన మండిపడ్డారు. జిల్లాలో ఉన్న వరి, మొక్కజొన్న ,పసుపు రైతులు సాగునీరు మరియు వ్యవసాయ సబ్సిడీలు లేక పండించిన పంటకు సరైన మద్దతు ధర లేక నానా ఇబ్బందులు పడుతుంటే జిల్లాలో ఉన్న మంత్రి మరియు ఎమ్మెల్యేలు నిమ్మకునీరెత్తినట్టు కూడా వ్యవహరించడం లేదని ఆయన మండిపడ్డారు. కెసిఆర్ ప్రభుత్వం మరియు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు రైతుల పట్ల తమ వైఖరిని మార్చుకొని రైతాంగానికి మేలు చేసేలా పథకాలను అమలు చేయాలని లేకపోతే వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర రైతాంగం మరియు జిల్లా రైతులు కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుండి రైతులకు విత్తనాల దగ్గర నుండి పంట చేతికొచ్చి వరకు పంట రుణాలతో పాటు వ్యవసాయ యంత్రాలు, సబ్సిడీ ఎరువులు కూడా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్బిన్ హందాన్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, ముప్ప గంగారెడ్డి, మీసాల సుధాకర్. జావేద్ అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# లంచం ఇచ్చుకో.. రోడ్డు తవ్వుకో

- అంబర్ పేట లోని పలు డివిజన్లలో యదేచ్చగా రోడ్ల తవ్వకాలు
- పట్టించుకోని జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్లు



అంబర్ పేట, మే 21 (యదార్థవాది) అంబర్ పేట నియోజక వర్గంలోని డివిజన్లలో కొంతమంది ఇండ్ల యజమానులు ఇష్టానుసారం సీసీ, బీటీ రోడ్లను ధ్వంసం చేసి నల్లా, డ్రైనేజీ కనెక్షన్లు తీసుకుంటున్న జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు సర్వత్ర వెల్లువెత్తుతున్నాయి.అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చొరవతో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని బస్తీలు, కాలనీల్లో కోట్లాది రూపాయల వ్యయంతో సీసీ, బీటీ రోడ్లను ఏర్పాటు చేశారు. పలుచోట్ల ఇంకా కొత్త రోడ్ల నిర్మాణం జరుగుతూనే ఉంది. డివిజన్ల వారిగా ఈ రోడ్లను పర్యవేక్షించడానికి జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు వర్క్ ఇన్స్పెక్టర్లను నియమించారు. ఈ వర్క్ ఇన్స్పెక్టర్ ఆయా డివిజన్లలో పర్యటిస్తూ రోడ్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉంటుంది. కానీ కొంతమంది వర్క్ ఇన్స్పెక్టర్లు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని, దీంతో ఇండ్ల యజమానులు కొత్తగా వేసిన సీసీ,బిటీ యదేచ్చగా ధ్వంసం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సదరు ఇండ్ల యజమానులు రాత్రి వేళల్లో కూలీలతో రోడ్లను తవ్వి వేస్తూ నల్లా, డ్రైనేజీ కలెక్షన్లు తీసుకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు. దీనిపై స్థానికులు వర్క్ ఇన్స్పెక్టర్లకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోవడంలేదని వారు పేర్కొన్నారు. యజమానుల నుండి వర్క్ ఇన్స్పెక్టర్లకు డబ్బులు అందుతుండడంతో వారు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా అంబర్ పేట్, నల్లకుంట, కాచిగూడ డివిజన్లలో రోడ్ల తవ్వకాలు జోరుగా సాగుతున్న, అక్కడి వరకు ఇన్స్పెక్టర్లు పట్టించుకోవడంలేదని వారు విమర్శిస్తున్నారు. కోట్లాది రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన రోడ్లు కళ్ళ ముందే పాడైపోయి గోతుల మయంగా తయారవుతున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిహెచ్ఎంసి సర్కిల్-16 ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సామాన్యుల ఫోన్ కాల్స్ పై స్పందన కరువు

## హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని క్షేత్రస్థాయి పోలీస్ అధికారుల తీరుపై సర్వత్రా నిరసన



అంబర్ పేట, మే 21 (యదార్థవాది): హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది పోలీసు అధికారులు తమ అధికారిక సెల్ ఫోన్లకు వచ్చే కాల్స్ పై స్పందించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం కమిషనరేట్ పరిధిలోని ఒక పోలీస్ స్టేషన్ కు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తో పాటు, అదనపు ఇన్స్పెక్టర్, నలుగురైదుగురు సెక్టార్ సబ్ ఇన్స్పెక్టర్లు విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల పాత పోలీస్ స్టేషన్లతో పాటు అదనంగా కొత్త పోలీస్ స్టేషన్లను సైతం ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్ హెచ్ ఓ లో తోపాటు అదనపు ఇన్స్పెక్టర్ కు, అడ్మిన్ ఎస్ఐకి, సెక్టార్ ఎస్ఐ లకు అందరికీ పోలీస్ శాఖ అధికారిక ఫోన్ నెంబర్లను కేటాయించడం జరిగింది. తమ తమ ఏరియాలకు చెందిన పోలీస్ అధికారుల అధికారిక నెంబర్లు స్థానిక ప్రజల వద్ద అందుబాటులో ఉంటాయి. నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు బాధ్యతాయుతమైన పౌరులు వెంటనే స్పందించి ముందుగా ఏరియా పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వడం చేస్తుంటారు. ప్రధానంగా ఏరియా కు చెందిన మహిళలు, సీనియర్ సిటిజన్లు పోలీస్ స్టేషన్లకు రావడానికి భయపడుతూ క్షేత్రస్థాయి పోలీస్ అధికారులకు ఫోన్ చేసి తమ సమస్యలను చెప్పుకుంటారు. అదేవిధంగా ఏరియాలో రాత్రి సమయంలో గొడవలు జరిగినప్పుడు, శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నమైనప్పుడు పౌరులు క్షేత్రస్థాయి అధికారులకు ఫోన్లు చేయడం పరిపాటి. ఇలాంటి సమయాల్లో పౌరులు చేస్తున్న ఫోన్ కాల్స్‌కు క్షేత్రస్థాయి పోలీస్ అధికారులు స్పందించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. అలాగే ఏరియాలో గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతున్న గంజాయి అమ్మకాలు, జూదకేంద్రాలు, వ్యభిచార గృహాలు తదితర అసాంఘిక కార్యకలాపాలపై పౌరులు సమాచార ఇద్దామన్న క్షేత్రస్థాయి పోలీస్ అధికారులు ఫోన్లు లిఫ్ట్ చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. క్షేత్రస్థాయి పోలీస్ అధికారులు అత్యవసర పరిస్థితుల్లో ఫోన్లు లిఫ్ట్ చేయకపోవడంతో పౌరులు డయల్ 100 కు సమాచారం అందిస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా ఈస్ట్, సెంట్రల్ జోన్లలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి పోలీస్ అధికారులు ఏరియా ప్రజల నుంచి వస్తున్న ఫోన్ కాల్స్ పై స్పందించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు సమాచారం తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి పోలీస్ అధికారులకు పాత్రికేయులు ఫోన్ చేసిన స్పందించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఏరియాలోని లీడర్లు, బడా వ్యాపారుల చేసే ఫోన్లను వెంటనే లిఫ్ట్ చేస్తున్న క్షేత్రస్థాయి పోలీస్ అధికారులు పౌరులనుంచి వచ్చే కాల్స్ ని నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలిసింది. అధికారిక ఫోన్ నెంబర్లకు వచ్చే ఫోన్ కాల్స్ పై వెంటనే రెస్పాండ్ కావాలని పోలీసు ఉన్నతాధికారులు పదే పదే క్షేత్రస్థాయి పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న వారు నిర్లక్ష్యాన్ని వీడడం లేదని తెలిసింది.

## బండి సంజయ్ కి బైపాస్ రోడ్డు వద్ద పార్టీ శ్రేణుల కలయిక జెస్సు అనిల్ ఆధ్వర్యంలో సన్మానం

ఆర్మూర్, మే 21 (యదార్థవాది): భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర రథసారథి, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, గౌరవ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ అన్న ఆదిలాబాదులో జరుగుతున్న ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబూరావు కొడుకు వివాహానికి వెళుతున్న మార్గమధ్యలో ఆర్మూర్ లోని పెర్కిట్ బైపాస్ రోడ్డు వద్ద వారికి బిజెపి ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో, పూలదండతో ఆహ్వానించడమైనది. ఈ మర్యాదపూర్వక స్వాగత కార్యక్రమంలో బిజెపి ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొంతం మురళీధర్, బిజెపి ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షులు పల్లె శ్రీనివాస్, బిజెపి ఆర్మూర్ పట్టణ కార్యదర్శులు పులి యుగంధర్, గుగులోత్ తిరుపతి నాయక్, ఓబీసీ మోర్చా ఆర్మూర్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ గౌడ్, బీజేవైఎం ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షులు సాయినాథ్ రెడ్డి, దళిత మోర్చ ఆర్మూర్ పట్టణ కార్యదర్శిబ్యావత్ ప్రవీణ్, బిజెపి సీనియర్ నాయకులు భూపేందర్, బిజెపి ఆర్మూర్ పట్టణ మత్స్య సెల్ కన్వీనర్ మార్వాడి పోశెట్టి, యోగిత్, రైతులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్

బాల్కొండ, మే 20 (యదారవాది): మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ ప్రసాద్ వాళ్ళ నాన్న కుమ్మరి మధుసూదన్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు.ఆయన వెంట బాల్కొండ మండల సునీల్ యువసేన సభ్యులు ఉన్నారు.

## సిపిఐ తిరుపతి రెడ్డికి మాతృ వియోగం



దేవరుప్పుల, మే 21 (యదార్థవాది): దేవరుప్పుల మండల కామారెడ్డిగూడెం గ్రామంలో సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బిళ్ల తిరుపతి రెడ్డి తల్లి బిళ్ల యశోధమ్మ (85) మృతి చెందారు. వారి భౌతికాయనికి పూలమాల వేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి,పొట్టిగుట తండా సర్పంచ్ మూధ శంకర్ నాయక్,కామారెడ్డి గూడెం ఉప సర్పంచ్ మరాఠీ క్రిష్ణ,సీనియర్ నాయకులు బిళ్ల.యాదవ రెడ్డి, మరాఠీ మల్లేష్, గాదరి. శ్రీకాంత్, చింత. పరుశరాములు, బిట్ల. వేణుగోపాల్, సిపిఐ ఎం నాయకులు జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు భత్తిని వెంకన్న, మండల అధ్యక్షులు బస్వ. రామచంద్రు, గనగాని. ఉప్పలయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు పయ్యావుల బిక్షపతి తదితరులు.

# రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కోసం దరఖాస్తు చేసుకోండి

## ఎన్.ఎస్.యు.ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్

నిజామాబాద్, మే 21 (యదార్థవాది): సంచలనాత్మక హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా జూన్ 2 ను నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కోసం నిజామాబాద్ జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల యువతీ, యువకులు, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎన్.ఎస్.యు.ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ గారు పిలుపునిచ్చారు. ఎన్.ఎస్.యు.ఐ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ అక్షయ్ లక్రా ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరు వెంకట్, ఎన్.ఎస్.యు.ఐ జాతీయ అధ్యక్షుడు నీరజ్ కుందాన్ ఆదేశాల మేరకు రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ విజయవంతం చేయాలని ఇచ్చిన పిలుపు మేరకు ఎన్.ఎస్.యు.ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ జిల్లా కాంగ్రెస్ భవన్ లో పత్రికా సమావేశం నిర్వహించి రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కు సంబంధించి వివరాలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వేణు రాజ్ మాట్లాడుతూ సంచలనాత్మక హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా జూన్ 2 ను నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడం జరుగుతుందని కావున



ఈ యొక్క పోటీలో నిజామాబాద్ జిల్లా లో గల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ప్రతి నిరుద్యోగ యువతీ యువకులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పోటీలో పాల్గొనాలనుకునే అభ్యర్థులు ముందుగా 7661899899 గల నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చిన వెంటనే రిజిస్ట్రేషన్ వెబ్ లింక్ తో కూడిన ఒక ఎస్.ఎం.ఎస్(SMS)ను పొందుతారని ఆ లింకు ద్వారా వారి వివరాలను అందులో జూన్ 1 వ తేదీ లోగా నమోదు చేసుకోవాలని ఆయన కోరడం జరిగింది. పోటీలో పాల్గొన్న అభ్యర్థులకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రథమ బహుమతి కింద ల్యాప్ టాప్, ద్వితీయ బహుమతి కింద స్మార్ట్ ఫోన్, తృతీయ బహుమతి కింద ట్యాబ్ లెట్ తోపాటు ప్రతి నియోజకవర్గంలో 40 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందని ప్రోత్సాహక బహుమతులలో 10 స్మార్ట్ వాచ్లు, 10 ఇయర్ పాడ్లు, 10 హార్డ్ డ్రైవ్‌లు, 10 పవర్ బ్యాంకులు బహుకరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మహిళా టాపర్లకు ప్రత్యేక బహుమతుల కింద ఎలక్ట్రిక్ స్కూటర్లను కూడా బహుకరించడం జరుగుతుందని ఈ బహుమతిని శ్రీమతి సోనియా గాంధీ గారి చేతుల మీదుగా హైదరాబాదులో ప్రధానం చేస్తారని ఆయన తెలియజేశారు. ఈ యొక్క ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కి 60 నిమిషాల్లో 60 ప్రశ్నలకు సమాధానం ఇవ్వవలసి ఉంటుందని అంశాలన్నీ కూడా భారతదేశ భౌగోళిక, చరిత్ర సాంస్కృతి, తెలంగాణ సాంస్కృతి, చరిత్ర, సామాజిక ఉద్యమాల గురించి ప్రశ్నలు ఉంటాయని ఆయన తెలిపారు. కావున నిజామాబాద్ జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని పరిధిలో 16 నుండి 35 సంవత్సరాలు గల విద్యార్థిని విద్యార్థులు మరియు యువతీ యువకులు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకోవాలని అలాగే క్విజ్ కాంపిటీషన్ కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే వాటి నివృత్తి కోసం 8142903456 మరియు 8142803456 నెంబర్లకు కాల్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. జిల్లాకు సంబంధించి అన్ని నియోజకవర్గాల పరిధిలోగల అభ్యర్థులకు ఇంకా ఏమైనా ఏవైనా సందేహాలు ఉంటే వ్యక్తిగతంగా తనను సంప్రదించవలసినదిగా వేణురాజ్ గారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో NSUI నాయకులు కుషాల్ రెడ్డి, మిక్కీ సోహం, లోకి, వినయ్,ప్రవీణ్, మని, ఉదయ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్
తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల వారిగా
స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు,
నియోజకవర్గం ఆర్‌సీ ఇంఛార్జీలు
మరియు మండల రిపోర్టర్లు కావలెను.
సీనియర్ రిపోర్టర్లకు
ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించగలరు:
63025 46622 / 90107 87408

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.